WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

# వారధి


తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:23
గురువారం,
26.09.2024

## రైతులకు సారీ చెప్పిన కంగన

- సాగు చట్టాలపై వ్యాఖ్యలు నా వ్యక్తిగతం
- వాటిని వెనక్కి తీసుకుంటున్నా
- క్షమాపణలు చెప్పిన బీజేపీ ఎంపీ కంగనా రనౌత్



**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**

కేంద్రం రద్దు చేసిన 3 సాగు చట్టాలను మళ్లీ తేవాలంటూ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధంలేదని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్పష్టంచేశారు. అవి పూర్తిగా తన వ్యక్తిగత అభిప్రాయాలేనంటూ బహిరంగ క్షమాపణలు తెలియజేశారు. వాటిని వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ఓ వీడియోను విడుదల చేశారు.'గత కొద్ది రోజులుగా రైతుల అంశంపై మీడియా నన్ను

2 లో



## రెండు రోజులు భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం..14 జిల్లాలకు ఎల్లో అలర్ట్
- వాతావరణ శాఖ హెచ్చరికలు

2 లో



# రాష్ట్రంలో 50-60 లక్షల నిరుద్యోగులు

## ఇప్పటికిప్పుడు 2 లక్షల ఉద్యోగాలిచ్చినా సమస్య పోదు

### నిరుద్యోగులు డిమాండ్ సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి

- సర్టిఫికెట్లకు నైపుణ్యాలకు పొంతన కుదరడం లేదు
- త్వరలో 35వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- ఉపాధి లేక చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువత
- డ్రగ్స్ పెడ్లర్లుగా మారుతున్న బీటెక్ విద్యార్థులు
- యువతకు ఉపాధి కల్పించడమే మా ప్రధాన కర్తవ్యం
- నైపుణ్య శిక్షణ అందించి ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పిస్తాం
- బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌లో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను వీలైనంత పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిరుద్యోగ సమస్య తీవ్రతను గుర్తించి.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించినట్లు తెలిపారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీలు, పీజీ పట్టాలతో కాలేజీ నుంచి బయటికి వచ్చిన యువతకు సరైన నైపుణ్యాలు ఉండటం లేదని.. ఇదే నిరుద్యోగ సమస్యకు ప్రధాన అంశమని పేర్కొన్నారు. అందుకే యువతకు కంపెనీలకు కావాల్సిన నైపుణ్యాలు నేర్పించి.. ఉద్యోగ కల్పన వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేకపోతే చెడు వ్యసనాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓవైపు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తూనే.. ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు పొందేలా యువతను తయారు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కంపెనీలకు కావాల్సిన ఉపాధి అవకాశాలపై యాజమాన్యాలతో చర్చించామని.. ఎలాంటి కోర్సులు చేసిన వారు కావాలని వారిని అడుగుతున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో డిమాండ్‌సప్లయ్ సూత్రాన్ని నిరుద్యోగ యువత గుర్తుంచుకోవాలని.. మార్కెట్‌లో అవసరం, డిమాండ్ ఉన్న కోర్సులను నేర్చుకోవడం వల్ల ఉద్యోగాలను సాధించవచ్చని వివరించారు. డిగ్రీ చదివే విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి ఆలోచించి వాటికి సిద్ధం కావాలని సూచించారు.

2 లో

# మూసీ పేరుతో వేల కోట్ల స్కామ్..!



- కొత్తగా మూసీని శుద్ధి చేయాల్సిన అవసరం లేదు
- గతంలో నిర్మించిన సీవరేజ్ ప్లాంట్లు సరిగ్గా వాడితే చాలు
- పాకిస్తాన్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చే యోచనలో సర్కార్
- హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం
- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్ల భారీ స్కామ్ జరుగుతోందని మాజీ మంత్రి కేటీఆర్.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. కొత్తగా మూసీ నదిని శుద్ధి చేయాల్సిన అవసరం లేదన్న కేటీఆర్.. గతంలో బీఆర్ఎస్ సర్కార్ నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాలుఎస్టీపీలను వినియోగించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి ఫతేనగర్ బ్రిడ్జి వద్దకు వెళ్లిన కేటీఆర్.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ పనుల ప్రాజెక్టులను పాకిస్తాన్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 4వేల కోట్లతో

2 లో



## 'పాలమూరు – రంగారెడ్డి'కి మహర్దశ

- మాకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అదే
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం
- 12 లక్షల ఎకరాలకు నీరందించడమే లక్ష్యం
- బీఆర్ఎస్ హయాంలో ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదు
- ప్రాజెక్టుకు కనీసం నీటి వాటా సాధించలేదు
- ముంపు బాధితులకు న్యాయపరంగా పునరావాసం
- నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో



## కాంగ్రెస్ అధికారంలోకొస్తే నాశనమే

- అవినీతి, బంధు ప్రీతికే జైకొడుతుంది
- హర్యానా ప్రజలు జాగ్రత్తగా ఓటు వేయాలి
- ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరిక

**వారధి న్యూస్, హర్యానా:**

హర్యానాలో పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వ నాశనం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. ఆ పార్టీకి ఓటు వేయడం అంటే హర్యానా సుస్థిరత, అభివృద్ధిని పణంగా పెట్టడమేనని ఆరోపించారు. సోనిపట్ జిల్లాలోని గోహనాలో బుధవారం

2 లో



## పార్కుల కబ్జాపై సమగ్ర సర్వే..

- అధికారులకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు
- హైడ్రాలో కొత్తగా 169 పోస్టులు..
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**వారధి, స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వ భూములే కాదు.. పార్కు స్థలాలను కాపాడే పనిలో హైడ్రా నిమగ్నమైంది. అమీన్‌పురా మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ఎండీఏ అనుమతులిచ్చిన లేఔట్లలో పార్కుల కబ్జాపై పలు ఫిర్యాదులందడంతో సమగ్ర సర్వేకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారు ఆదేశించారు. ఈ క్రమంలోనే అమీన్‌పురా మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబరు 152, 153లో హుడా అనుమతి పొందిన వెంకటరమణా కాలనీలో పార్కుల స్థలాల కబ్జాపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించింది. బుధవారం సర్వే

2 లో

## పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్

అమెరికన్ కంపెనీలకు మంత్రి భట్టి పిలుపు

2 లో



# పాలమూరును ఎండబెట్టారు.. కాళేశ్వరాన్ని పండబెట్టారు


- పాలమూరు కరువుకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ
- 14 లక్షల ప్రజలను వలస పాలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- పాలమూరు–రంగారెడ్డిని అడ్డుకున్న ఘనత వారిదే
- కేసీఆర్ హయాంలో 57 టీఎంసీల రిజర్వాయర్లు నిర్మించాం
- కృష్ణా నదిలో నీళ్లు ఉన్నా రిజర్వాయర్లలో నీటిని నింపని పాపం వారిదే
- మంత్రుల పర్యటనతో పాలమూరుకు ఒరిగేది శూన్యం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం



**వారధి న్యూస్, వనపర్తి:**

పాలమూరు కరువుకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాడిపంటల పాలమూరును పడావుపెట్టి 14 లక్షల మంది ప్రజలను వలసల పాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు

2 లో



కాళేశ్వరంపై

## విచారణ వేగవంతం..

- ప్రాజెక్టు నష్టానికి బాధ్యులెవరు?
- నిధుల సేకరణ, బిల్లులు ఎలా చెల్లించారు
- లోన్లు తీసుకోవడానికి అనుమతి ఇచ్చిందెవరు..?
- అకౌంట్స్ అధికారులపై కమిషన్ ప్రశ్నల వర్షం

2 లో

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## బీఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టుపై తీవ్ర నిరసన

**వారధి న్యూస్, వనపర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వంలో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి ని అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. వనపర్తి టౌన్ పోలీసు స్టేషన్ లో జరిగిన అక్రమ అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తోందని, అక్రమ అరెస్టులు చేయడం, పోలీసులు ఇష్టానుసారం వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమైన విషయం అని వారన్నారు. మా నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అడుగుజాడల్లో ప్రజల పక్షాన ఉండి ప్రశ్నిస్తామని వారు పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గిరి, హేమంత్ ముదిరాజ్, జోహబ్ హుస్సేన్, చిట్యాల రాము, మోహన్ యాదవ్, నవీన్ కుమార్ చారి, ఎండి ఆలీం, రామస్వామి పాల్గొన్నారు.



## తిప్పన్నపేట అంగన్వాడీ కేంద్రంలో
# పోషణ మాసం కార్యక్రమం

**వారధి న్యూస్, జగిత్యాల:** తిప్పన్నపేట అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ, మనకు అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్, చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు.ఇల్లు మరియు ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా ఉండవచ్చని ఆమె సూచించారు. కార్యక్రమంలో బాలామృతం ద్వారా తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను పిల్లలకు వివరించి, వారికి ఇష్టమైన వాటిని తినిపించాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ దినోత్సవం సందర్భంగా పెద్దవాళ్లతో ప్రేమగా ఉంటూ, వారికి గౌరవం ఇవ్వాలని మమత సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, హెల్త్ సూపర్వైజర్ గణేష్‌రాథోడ్, ఏఎన్ఎం లావణ్య, సెక్రటరీ కొమురయ్య, మహిళా సాధికారిత నుండి హేమ, గౌతమి, స్వప్న, అంగన్వాడీ టీచర్లు శోభ, నీరజ, వరలక్ష్మి, ఆశాలు రజిత, భార్గవి, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్
# ఉమా సుజాత సస్పెండ్

**వారధి న్యూస్ , వనపర్తి :** జిల్లా కేంద్రంలోని మర్రికుంట దగ్గర ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ సి హాస్టల్‌లో మెనూ పాటించకుండా విద్యార్థులతో ఇష్టానుసారంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వచ్చిన ప్రిన్సిపాల్ ఉమా సుజాతను సస్పెండ్ చేసినట్లు బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ తెలిపారు.విద్యార్థులను చదువుకోనివ్వకుండా ,వారి సొంత డబ్బులతో హాస్పిటల్ కు తీసుకెళ్లాలని, ఏ విద్యార్థికి ప్రాబ్లం ఉన్నా నాకు సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ పై ఆరోపణలు రావడంతో, తరగతి గదిలోకి చెప్పులు వేసుకుని వెళ్లడం ,విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయడం వంటి ఆరోపణలు ప్రిన్సిపాల్‌పై ఉండడంతో శివ నాయక్ సీఎంఓ కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో వెంటనే సెక్రటరీ స్పందించి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ ఉమా సుజాత సస్పెండ్ చేయడంతో శివ నాయక్ సీఎంవో కార్యాలయానికి , సెక్రటరీకి ధన్యవాదాలు తెలిపారు.

# మరో వ్యక్తితో సన్నిహితంగా ఉన్నందుకే

- **బెంగళూరు మహిళ హత్య కేసులో సంచలనం**
- **దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు**
- **ఆమెతో పాటు ఉద్యోగం చేస్తున్న వ్యక్తే నిందితుడు**
- **ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు**

**వారధి న్యూస్, బెంగళూరు:**

బెంగళూరులో సంచలనం సృష్టించిన మహాలక్ష్మి హత్యకేసులో పోలీసులు కీలక విషయాలు కనుగొన్నారు. ఆమెతో పాటు ఉద్యోగం చేస్తున్న వ్యక్తే ఈ దారుణ హత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. బాధితురాలు మరొకరితో సన్నిహితంగా ఉండటాన్ని చూసి ఓర్వలేక నిందితుడు ముక్తి ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ ప్రధాన నిందితుడి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని పోలీసు వర్గాలు తెలిపాయి. అతడిని పట్టుకునేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఒడిశా బెంగాల్ సరిహద్దు సమీపంలో అతడి జాడ కోసం వెతుకుతున్నట్లు తెలిపారు.

బాధితురాలు మహాలక్ష్మి, నిందితుడు ముక్తి ఇద్దరు ఒకే సంస్థలో ఉద్యోగం చేసేవారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉత్తరాఖండ్‌కు చెందిన అష్రఫ్ అనే వ్యక్తి తన భార్యను హత్య చేసి ఉంటాడని భర్త హేమంత్ దాస్ అనుమానం వ్యక్తం చేశారు. అష్రఫ్‌తో తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ విషయంలోనే తమ మధ్య గొడవ మొదలైందని చెప్పారు. అప్పట్నుంచే తాము కలిసి ఉండట్లేదని వెల్లడించారు.

బెంగళూరులోని మల్లేశ్వరం ప్రాంతంలో మహాలక్ష్మి, శ్రద్ధా వాకర్ తరహాలో దారుణ హత్యకు గురైంది. నిందితుడు, బాధితురాలని 59 ముక్కలుగా కోసి ఫ్రిడ్జ్‌లో దాచి పెట్టాడు. బాధితురాలి ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటం వల్ల ఇంటి యజమాని ఆమె తల్లికి సమాచారమిచ్చారు. పోలీసులుతో కలిసి ఆమె ఇంట్లో వెళ్లేసరికి బాధితురాలి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. మహాలక్ష్మి చివరగా సెప్టెంబరు 1వ తేదీన ఉద్యోగానికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

సెప్టెంబరు 2వ తేదీ నుంచి బాధితురాలి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు చెబుతున్నారు. బాధితురాలికి విషమిచ్చి చంపారా అనే తెలుసుకునేందుకు పేగులను టాక్సికాలజీ పరీక్షకు పంపారు. ఫ్రిడ్జ్‌పైన ఉన్న వేలిముద్రలను ఫోరెన్సిక్ బృందం విశ్లేషిస్తోంది. దుండగుడు ఆమె మృతదేహాన్ని 30 ముక్కలుగా నరికి ఉండొచ్చని ప్రాథమికంగా భావించారు. కానీ, పోస్టుమార్టంలో 59 ముక్కలుగా నరికేసినట్లు తేలింది. ఆమె తలనే మూడు ముక్కలుగా పగలగొట్టాడని వైద్యులు గుర్తించారు.





# 'పాలమూరు – రంగారెడ్డి'కి మహర్దశ

**వారధి న్యూస్, వనపర్తి:**

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ త్వరలో పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. మొదటగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్ జలాశయంతో పాటు గట్టు ఎత్తిపోతల పథకాన్ని సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, సంబంధిత శాసన సభ్యులు, ఆర్థిక, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డికి 27వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కనీసం ప్రాజెక్టుకు నీటివాటా సాధించలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ఆర్ఎండ్ఆర్‌కు రూ.45 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. పాలమూరు రంగారెడ్డి పూర్తైతే 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని ఆ చిత్తశుద్ధితోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు.

**శంకర సముద్రం జలాశయం పనుల పరిశీలన**

భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి వద్ద నిర్మించిన శంకర సముద్రం జలాశయం పనులను మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. ఆ జలాశయం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించవచ్చని చిన్నచిన్న సమస్యలతో పూర్తిస్థాయిలో అందించలేక పోతున్నట్లు జూపల్లి ఉత్తమ్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్‌లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. జలాశయాన్ని పూర్తి చేయాలంటే పునరావాసం ప్రధాన సమస్యగా మారిందని, గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించిన 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాల్సి ఉందని మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి ఉత్తమ్ దృష్టికి తెచ్చారు. పునరావాసానికి రూ.75కోట్లు, ఆనకట్టకి మరో రూ.10 కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మంత్రికి వివరించారు. పునరావాసానికి ఏర్పాటు, కాలువల నిర్మాణానికి ఎంత ఖర్చుచేస్తే అదనంగా ఎంత ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చో వారంలో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభిని ఉత్తమ్ ఆదేశించారు. అక్కడి నుంచి నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ఉత్తమ్ పరిశీలించారు.

త్వరలోనే కమిటీ వేసి సమస్యలు పరిష్కరిస్తాం : అంజనగిరి జలాశయం హెడ్‌రెగ్యులటర్, సర్జ్ పూల్, ప్రధాన కాలువ, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల డెలివరీ సిస్టంలను పరిశీలించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్వాసితులైన బోడబండ తండా, హేమనాయక్ తండా, లచ్చునాయక్ తండా, అంజనగిరి నిర్వాసితులతో భేటీఅయ్యారు. న్యాయం చేయాలని నిర్వాసితులు కోరగా మానవతా దృక్పథంతో పరిశీలిస్తామని త్వరలో కమిటీ వేసి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని ఉత్తమ్ భరోసా ఇచ్చారు. కె.ఎల్.ఐ, పాలమూరు రంగారెడ్డి ప్రధాన కాలువల లైనింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ముంపు బాధితులకు పునరావాసం**

ఉదండాపూర్‌తో పాటు, ఇతర రిజర్వాయర్లలో ముంపునకు గురైన వారికి న్యాయపరంగా పునరావాసం అందిస్తామని వెల్లడించారు. గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు సామర్థ్యం పెంపునకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈఎన్‌సీని మంత్రులు ఆదేశించారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్లతో పాటు అన్ని ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని ఉత్తమ్ వెల్లడించారు.

**ఉదండాపూర్ భూ నిర్వాసితుల నిరసన**

ఎన్నికలకు ముందు ఉదండాపూర్ భూనిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రాజెక్టులు పనులు ఎలా మొదలు పెడతారని మంత్రుల పర్యటన సందర్భంగా బాధితులు నిరసనకు దిగారు. ఉదండాపూర్ జలాశయాన్ని మంత్రులు ఉత్తమ్, జూపల్లి సందర్శించినప్పుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎంపీ మల్లురవితో నిర్వాసితులు వాగ్వాదానికి దిగారు. ఇచ్చిన మాట ప్రకారం ప్యాకేజీ, వ్యవసాయ భూముల పరిహారాన్ని పెంచాలని కోరారు. పునరావాసం పూర్తయ్యే వరకు ప్రాజెక్టు పనులు జరగనివ్వబోమని భూనిర్వాసితులు హెచ్చరించారు. పరిహారం పెంపుపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం మూడు తండాలకి ప్యాకేజీ డబ్బులు చెల్లించామని, వల్లూరు, ఉదండాపూర్ గ్రామాలకు సైతం త్వరలోనే నగదు జమచేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ (జనరల్) అనిల్ కుమార్, ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ కేశవ్ రావు, మధుసూదన్ రెడ్డి, డీఈ ఎల్ల స్వామి, ఏఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోవడం మంచిదే..

- **గాడిద ఉంటేనే కదా గుర్రం విలువ తెలిసేది**
- **చిట్టినాయుడు ఉంటేనే కేసీఆర్ విలువ తెలుస్తుంది**
- **సీఎం అవుతానని రేవంత్ కూడా అనుకోలేదు**
- **సీఎం రేవంత్, ఆయన బ్రదర్స్ రాష్ట్రాన్ని దోచేస్తున్నారు**
- **ఇచ్చిన హామీలు అమలుచేసే దాకా వదిలిపెట్టం**
- **పార్టీ మారిన ఎమ్మెల్యేల భయం మొదలైంది**
- **పోయిన చెత్త అంతా పోనివ్వండి**
- **మళ్లీ తప్పులు జరగకుండా పార్టీని పునర్నిర్మించుకుందాం**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**



**వారధి, స్టేట్ బ్యూరో:**

గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుందని, చిట్టి నాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలిసేది అని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఓడిపోవడం కూడా మనకు మంచిదేనని.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూసి కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా ఇప్పుడు గులాబీ కండువా వైపే చూస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో జరిగిన హన్మకొండ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల సమావేశంలో కేటీఆర్‌తో పాటు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల వారీగా కమిటీలు వేస్తామని తెలిపారు. వాటి అమలు కోసం ఆ బృందం షాడో గవర్నమెంట్ తరహాలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పనిచేస్తుందని తెలిపారు. ఈ దఫాలో ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని ఆయన దోస్తులే తనకు చెప్పారని అన్నారు. 2028లో సీఎం అవుదామనుకొని నోటికొచ్చినట్లు అడ్డగోలు అబద్ధాలు చెప్పారని ఎద్దేవా చేశారు. కొత్త పథకాలు కాదు ఉన్నవి ఇస్తేనే ఈ ముఖ్యమంత్రి గొప్ప అని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తానని మోసం చేశారని ధ్వజమెత్తారు.

**రాష్ట్రాన్ని దోచేస్తున్నారు..**

చిట్టి నాయుడు వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. మంత్రులు ఎక్కడికక్కడ దోపిడీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు రాష్ట్రం మీద స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి రాష్ట్రం మీద, ప్రజల మీద ప్రేమ లేదని పైసలు సంపాదించుకోవడం మీదే ఉందని అన్నారు.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలో భయం**

పెద్దపెద్ద నాయకులు మంచి పదవులు అనుభవించి రేవంత్‌రెడ్డి చుట్టూ తిరుగుతున్నారని పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పుతో వారికి భయం మొదలైందని కేటీఆర్ తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఉపఎన్నికకు రాజయ్య అభ్యర్థి అని ఇప్పటికే కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు.

**కాంగ్రెస్‌కు రక్షణ కవచంలా బీజేపీ**

కాంగ్రెస్ ప్రభుత్వం మీద తాము పోరాటం చేస్తుంటే బీజేపీ ఎంపీలు వాళ్లకు రక్షణ కవచంగా వస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రకటించిన అన్ని డిక్లరేషన్ల మీద పోరాడుతున్నామని నిత్యం కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎండగట్టాలని నేతలకు పిలుపునిచ్చారు. కుంభకోణాలు చేసే నేతల బుద్ధి మారదని వరంగల్‌లో భూకబ్జాలు జరుగుతున్నాయని తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం తనను ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. మనం చేసింది చెప్పుకోలేదు... కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారని మండిపడ్డారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని వాపోయారు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలను శాసిస్తోందని గుర్తు చేశారు. పార్టీ నుంచి పోయిన చెత్త అంతా పోనివ్వండని, గతంలో జరిగిన తప్పులు జరగకుండా చూసుకొని పార్టీని మంచిగా నిర్మాణం చేసుకుందామని అన్నారు.



# కాళేశ్వరంపై విచారణ వేగవంతం..

**వారధి, స్టేట్ బ్యూరో:**

కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతం చేసింది. దీని కోసం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ బహిరంగ విచారణ చేపట్టారు. కాగా బుధవారం జరిగిన కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు కార్పొరేషన్ అండ్ జనరల్ అకౌంట్స్ అధికారులు హాజరయ్యారు. కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ హరి భూషణ్ శర్మను కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపులు, కాళేశ్వరం ప్రాజెక్టు బడ్జెట్ ప్రిపరేషన్ అంశాలపై అధికారులను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పడింది? సిబ్బంది ఉద్యోగుల జీతాలు ఎవరు చెల్లించారు అని ప్రశ్నించింది కమిషన్. కార్పొరేషన్ ద్వారా లోన్లు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంక్ లలో ఫిక్స్డ్ డిపాజిట్ చేసినట్లు వెంకట అప్పారావు చెప్పారు. ఫిక్స్డ్ డిపాజిట్ ద్వారా వచ్చిన డబ్బులను కాళేశ్వరం కార్పొరేషన్ ఆఫీస్ మెయింటెనెన్స్ కోసం వాడినట్లు అధికారి తెలుపగా.. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి... లోన్స్ నుంచి వచ్చే వడ్డీ నిధులను జీతాలుగా ఎలా తీసుకుంటారు అని అధికారులను ప్రశ్నించింది కమిషన్.అంతేకాకుండా.. కాళేశ్వరం కమిషన్ కార్పొరేషన్ లో కాంట్రాక్టు, డిప్యూటేషన్ పై వచ్చి మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నట్లు అప్పారావు తెలిపారు. కొంతకాలం బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తే వాటినుంచి వచ్చే ఇంట్రెస్ట్ డబ్బులు ద్వారా మెయింటినెన్స్ చేసినట్లు కమిషన్ చెప్పారు అధికారులు. కాళేశ్వరం కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం చెక్ చేస్తారా అని, లోన్లు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారు అని కార్పొరేషన్ అధికారులను ప్రశ్నించింది కమిషన్. చీఫ్ సెక్రటరీ ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు అప్రూవల్ తర్వాత లోన్లు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కాళేశ్వరం కార్పొరేషన్ కు లోన్లు తీసుకున్న తర్వాత ఏమైనా అసెట్స్ వచ్చాయా అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రస్తుతం కాళేశ్వరం కార్పొరేషన్ కు ఎలాంటి ఆదాయం లేదని అసెట్స్ లేవని అధికారులు కమిషన్‌కు తెలిపారు. బిల్లులు ఎలా చెల్లించేవారు ఎవరి ఆదేశాల మేరకు చెల్లించారు అని అకౌంట్స్ అధికారులను కమిషన్ ప్రశ్నించింది. చెల్లించిన బిల్లుల వివరాలను ఆన్లైన్లో పెట్టారా అని కమిషన్ చీఫ్ చంద్ర గోష్ ప్రశ్నించారు. బిల్లుల చెల్లింపులు నిబంధనల ప్రకారమే జరిగాయని కమిషన్ ముందు అధికారులు చెప్పారు.. అయితే.. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను పదేపదే కమిషన్ చీఫ్ చంద్ర గోష్ అడిగినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయం పై చెప్పిన కాగ్ నివేదికతో అంగీకరిస్తారని ప్రశ్నించింది కమిషన్. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందని తమ అభిప్రాయం అకౌంట్స్ అధికారులు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై ఆర్థిక క్రమశిక్షణ ఫెయిల్యూర్ కి ఎవరు బాధ్యత వహిస్తారని కమిషన్ ప్రశ్నించగా.. ఆర్థిక క్రమశిక్షణ ఫెయిల్యూర్ బాధ్యత విషయం పై స్పందించలేమంటూ చెప్పిన అకౌంట్స్ అధికారులు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేశారు అకౌంట్ ఆఫీసర్ పద్మావతి. కమిషన్ అడిగే ప్రశ్నలకు నా పరిధి కాదు, నేను చెప్పలేను అంటూ మౌనం పాటించారు.

# బీజేపీ మెగా మెంబర్షిప్ డ్రైవ్ లో పాల్గొన్న హన్మకొండ మాజీ శాసనసభ్యులు ధర్మరావు

**వారధి న్యూస్, వీపనగండ్ల:** అంత్యోదయ విధానంతో సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి మెగా మెంబర్షిప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఎల్లేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో మెగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హన్మకొండ మాజీ శాసనసభ్యులు , సభ్యత్వ జోనల్ ఇంచార్జి ధర్మారావు హాజరయ్యారు. మొదటగా గోవర్ధనగిరి గ్రామంలోని యువకులను , ప్రజల చెంతకు చేరుకొని బిజెపి దేశం కోసం చేస్తున్న కార్యక్రమాలను, అదే విధంగా ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, దేశం కోసం, ధర్మం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని, ప్రజలు పెద్ద ఎత్తున పార్టీకి మద్దతుగా భాగస్వామ్యం చేయాలని, మన దేశాన్ని వికసిత్ భారత్ గా ఎదగాలంటే ప్రతి ఒక్కరి మద్దతు బీజేపీకి అవసరం అని బీజేపీలో సభ్యత్వం తీసుకోని నరేంద్ర మోదీని మరింత బలోపేతం చేయాలని వారు కోరారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన టార్గెట్ ను "వన్ బూత్ 100 సభ్యత్వాలను" విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వారధి
తెలుగు దిన పత్రిక





# వ్యాపార సముదాయాలపై తూనికలు కొలతల అధికారుల ఆకస్మిక దాడులు

- 11 మందిపై కేసు నమోదు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో తూనికలు కొలతల అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పట్టణంలోని చికెన్ సెంటర్, కూరగాయల దుకాణాలు, జువెలరీ షాపులు, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక పనికి చేపట్టారు. ఈ సందర్భంగా 15 షాపులపై దాడులు నిర్వహించగా 11 షాపుల్లో కాంటాలకు సక్రమంగా ముద్రలు లేనందువల్ల 11 దుకాణాలపై కేసులు చేసి పదివేల నుండి 15వ వరకు జరిమానాలు విధించడం జరిగిందని తూనికల కొలతల శాఖ అధికారి అశోక్ రావు తెలిపారు. తూకాల్లో మోసాలకు ఎవరు పాటుపడిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.




# రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించండి

- కోదండరాం కు నివేదించిన ఆల్ మే వా ప్రతినిధి బృందం

**వారధి న్యూస్, మహబూబ్ నగర్**తెలంగాణ రాష్ట్రములో గత మార్చి నెల నుండి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఈ కుబెర్లో పెండింగ్ ఉంచడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆల్ మే వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఏ.వహీద్ షాహ్ ఖాద్రి తెలిపారు. వారు ఎం ఎల్ సీ శ్రీ కోదండరామ్ ని హైద్రాబాద్‌లో కలిసి, వెంటనే బిల్లుల మంజూరీకి కృషిచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఉద్యోగస్తులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఎ.లు, 51% ఫిట్మెంట్‌తో పి ఆర్ సి, క్యాష్ లెస్ హెల్త్ కార్డులు, అలాగే గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ ఒకేసారి విడుదల చేయాలని ముఖ్యమంత్రికి వివరించాలని కోరారు. ఈ విషయంపై కోదండరామ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆల్ మే వా రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్, సలహాదారు యూసఫ్ బిన్ నాసర్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై డిపిఓ ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో శ్రీశైలం హైదరాబాదు ప్రధాన రహదారి వెంట ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మన్ననూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు జిల్లా పంచాయతీ అధికారికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మన్ననూరు గ్రామంలో శ్రీశైలం హైదరాబాదు ప్రధాన రహదారి వెంట విలువైన ప్రభుత్వ భూములను కొందరు రాజకీయ నాయకుల అండదండలతో గ్రామపంచాయతీ అధికారులకు లంచాలను ఎరగా చూపి విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులు పాగా వేసి వ్యాపార సముదాయాలను గృహాలను నిర్మించి కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేశారని వాటిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేసి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడి ప్రభుత్వ అవసరాలకు ఆ భూమిని వాడుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని డిపిఓ ను కోరారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనపరచి ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై సమగ్ర విచారణ చేసి వాటికి తొలగించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జోరుగా బిజెపి పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమలు

- స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నరు
- సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి



**వారధి న్యూస్, హైదరాబాద్:** బౌద్ధ నగర్ డివిజన్‌లో బిజెపి నాయకురాలు యాదమ్మ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు బిజెపి పార్టీ సభ్యత నమోదు అధిక శాతం చేయించడం జరిగిందని తెలిపారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి సభ్యత్వం చేయిస్తున్నారని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బిజెపి పార్టీ కి మద్దతు పలుకుతున్నారని మేకల సారంగపాణి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువకులు, ముస్లింలు, బడుగు బలహీనవర్గాలు విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, ఉన్నత వర్గాలు అందరూ బిజెపి సభ్యత్వాన్ని తీసుకొని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి మద్దతు తెలుపుతున్నారని మేకల సారంగ పాణి ఈ సందర్భంగా వెల్లడించారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హనుమంతు ముదిరాజ్, సత్యనారాయణ, వనమాల శ్రీనివాస్, ఓములు ముదిరాజ్, శ్యామ్ ముదిరాజ్, మమత, జయశ్రీ, దేవుడు కుమార్, ఈ ఎల్ ప్రతాప్ కుమార్, బిక్షపతి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'దేవుడు " కనికరించిన "పూజారి " కనికరించలేనట్టు జనగామ ఏరియా ఆసుపత్రి తీరు

- జనగామ ఏరియా అస్పత్రి ఓ. పి దగ్గర బారులు తీరిన రోగులు
- ఉదయం ఓపీలు తీసుకున్న రోగులు
- రోగులకు అందుబాటులో లేని వైద్యులు
- పేద ప్రజలకు అందని వైద్యం
- ఎవరికి చెప్పాలో తెలియని అయోమయం స్థితిలో రోగులు
- ఆస్పత్రి సూపర్డెంట్ బాధ్యత రహితం



**వారధి న్యూస్, జనగామ :** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పెద్దదిక్కుగా ఉంది. అలాంటి ప్రభుత్వ ఆసుపత్రి జనగామ ఏరియా ఆసుపత్రిలో నిరుపేదలకు వైద్యం అందక ఆందోళనలో పేద ప్రజలు. పూర్తి వివరాల్లోకి వెళ్తే జనగామ పట్టణంలో పెద్ద ఆస్పత్రి గా ఏరియా హాస్పిటల్ ఉంది, ఈ ఆస్పత్రి లో రోగులు వైద్యం పెంచుకోవాలంటే రోగి పూర్తి వివరాలు ఇచ్చి ఓ పి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వైద్యం చేయించుకోవడానికి ఉదయం 7 గంటలక నుండి మధ్యాహ్నం 12 గం. ల వరకు ఓ పి తీసుకున్న రోగులు. ఓపీలు తీసుకున్న రోగులకు ఆస్పత్రిలో వైద్యం కొరకు వెళితే వైద్యం చేయాల్సిన డాక్టర్లు లేక పోవడంతో నిరాశ్రయులుగా ఉండిపోయిన రోగులు. ఎవరికి చెప్పుకోవాలనో తెలియని స్థితిలో రోగులు గుంపులుగా ఆస్పత్రి ఆవరణంలో నిలబడ్డారు. పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని దేవాలయం లాగా కొలుస్తారు. ఉదయం నుండి ఓ పి లు తీసుకున్న వయసు మళ్ళీ నా ముసలోళ్ళు, చిన్నపిల్లలు, మహిళలు అసహనానికి గురి ఆస్పత్రి సూపర్డెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వేసి ఆస్పత్రిలో నిరుపేదలకు వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయి, కానీ జనగామ ఏరియా ఆసుపత్రికి పేద ప్రజల రోగుల కష్టాలు కనబడడం లేదని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ ఏరియా ఆస్పత్రి లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుల పై సంబంధించిన ఉన్నంత అధికారులు చర్యలు తీసుకోవాలని జనగామ ఆస్పత్రి రోగులు కోరుతున్నారు.




# విద్యార్థుల విద్య ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి


- ఎస్ఎఫ్ఐ

**వారధి న్యూస్, పెబ్బేరు:** ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి కళాశాలలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుండా విద్యార్థుల యొక్క జీవితాలతో చెలగాటం మాడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న విద్యారంగ పరిస్థితి మారడం లేదన్నారు.

**ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం ఎంపిక**
ఎస్ ఎఫ్ ఐ పెబ్బేరు మండల కన్వీనర్ గా అంజి, కొకన్వీనర్ గా లక్ష్మణ్ కమిటీ సభ్యులుగా మహేష్, శివ, వెంకటేష్,శివ కోటి, సందీప్ లను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది సమక్షంలో ఎన్నుకోవడం ఎన్నుకున్నారు.

# భర్త ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భార్య

- కుటుంబ సభ్యుల ఆరోపణ
- విచారిస్తున్న పోలీసులు



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** కట్టుకున్న భర్తను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భార్య ఉదంతం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, భర్త బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో సాయి అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. నెల క్రితం అతనికి గుడిపల్లి గ్రామానికి చెందిన ఓ యువతితో పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. కాగా పెళ్లి అయినప్పటి నుంచి ఆమె భర్తను తరుచూ అవమానపరుస్తూ ఉండేది. రెండు రోజుల ముందు ఫోన్లో ఇద్దరు వ్యక్తులతో చాటింగ్ చేస్తూ భర్త సాయికి దొరికిపోయింది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ప్లాన్ ప్రకారం సాయిని హత్య చేసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించింది. స్థానికులు ఇంట్లో ఘటనాస్థలాన్ని పరిశీలిస్తుండగా ఫ్యాన్ రెక్కకు టవల్ కట్టి ఉండడంతో కాలనీవాసులకు అనుమానం వచ్చింది. ఇది ఆత్మహత్య కాదని, ఖచ్చితంగా హత్య అని బుధవారం పోలీస్ స్టేషన్ లో మృతుని బంధువులు ఫిర్యాదు చేశారు. జిల్లా ఆస్పత్రిలోని మార్చురీలో ఉన్న మృతదేహాన్ని నాగర్ కర్నూల్ 2వ ఎస్ఐ రమాదేవి పరిశీలించారు. మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. ఫోన్ లో చాటింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నాగర్ కర్నూల్ పోలీసులు తెలిపారు.



# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి

- ఉద్యమాల గడ్డ మణికేశ్వర్ నగర్ ప్రజలకు తక్షణమే ఆసుపత్రి నిర్మించాలి
- సికింద్రాబాద్ ప్రజల సమస్యలు పరిష్కరించాలి
- సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదాం సంతోష్ కుమార్

**వారధి న్యూస్, హైదరాబాద్:** సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, ఎస్ ఆర్ ఈ ఎస్ జనరల్ సెక్రెటరీ, డా. మర్రి రాఘవయ్య , కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహా ని గాంధీ భవన్ కలిశారు. అనంతరం మంత్రిని సన్మానించి సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజల సమస్యల గురించి వివరించారు. తార్నాక డివిజన్ మణికేశ్వర్ నగర్ లో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మంత్రిని కోరిన ఆదం సంతోష్ కుమార్. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మణికేశ్వర్ నగర్ ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రి భవనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించిన అదం . తక్షణమే ఆస్పత్రి నిర్మిస్తే పేద ప్రజల జీవితంలో వెలుగు వస్తుందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆస్పత్రి నిర్మాణ దశగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు వెల్లడించారు



# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో తిరుపతి లడ్డు వివాదం పై నిరసన దీక్ష

- దోషులను కఠినంగా శిక్షించాలి
- హిందువులంతా ఐక్యమతంతో పోరాడాలి
- లస్కర్ జిల్లా సాధన సమితి

**వారధి న్యూస్, హైదరాబాద్ :** లడ్డు తయారీలో జంతువుల కొవ్వులను వాడారు అనే వివాదంపై లష్కర్ జిల్లా సాధన సమితి గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో నామాల గుండు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నామాలు గుండు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నోముల ప్రకాష్ గౌడ్, పార్టీలకతీతంగా బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్. కాంగ్రెస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అత్యంత పరమ పవిత్రమైన తిరుపతి లడ్డు అనగానే ప్రతి ఒక్క హిందువు పవిత్రంగా కళ్ళకు అద్దుకొని తినే ఆ ప్రసాదంలో కూడా ఇలాంటి జంతు కొవ్వులను కలపడం నాణ్యతలేని కల్తీ నెయ్యిని వాడడం చాలా దారుణం అని, దీనికి సంబంధించిన అధికారులను పాలకమండలిని విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, ఆకారం రమేష్, టిడిపి నాయకులు మహేందర్ యాదవ్, కె కొమరయ్య, రమేష్, ప్రవీణ్, కుంచాల ఏడుకొండలు, కరాటే రాజు బాలరాజు యాదవ్, లష్కర్ జిల్లా కన్వీనర్ కొండల్ వెంకటేశ్వరరావు, ప్రభు గుప్త సునీల్, కృష్ణ ముదిరాజ్, శైలేందర్, మిట్టపల్లి బాబురావు, అశోక్, అశోక్ చారి, టిఆర్ఎస్ శేఖర్, మహాత్మా లలిత సహస్రనామ పారాయణ మండలి సత్యవతి, విశాలాక్షి, జబర్దస్త్ ఆర్టిస్టు శ్రీహరి, లయన్స్ క్లబ్ రామారావు, పర్రె గోపాల్,వివేక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మద్దతు ప్రకటించారు. అదేవిధంగా పంచ ఆశయ పరిషత్ బ్రాహ్మణ సంఘం ప్రధాన కోశాధికారి జగన్ బృందం మద్దతు ప్రకటించారు



# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దూసుకెళ్తున్న బిజెపి

- దేశంలో ఏ పార్టీ బిజెపి దరిదాపుల్లో లేదు: ధర్మారావు

**వారధి న్యూస్, వనపర్తి** దేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి పార్టీకి ఎవరూ సమీపంలో కూడా లేరని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మరియు జిల్లా పరిశీలకులు ఎం. ధర్మారావు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో, బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ధర్మారావు మాట్లాడారు.తన ప్రసంగంలో ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడానికి దేశంలోని పేద వర్గాల సంపూర్ణ మద్దతే ప్రధాన కారణమని, కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయాలు దేశంలో వర్గీయ రాజకీయాలకు పునాదివేశాయని విమర్శించారు. 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మరింత బలంగా విజయం సాధిస్తుందని ధర్మారావు తెలిపారు.విద్య, ఆరోగ్యం, ఉచిత రేషన్ వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో బిజెపి చేసిన కృషిని ప్రస్తావిస్తూ, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం సాధించి అధికారం చేపట్టే దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పి. రాములు, జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో కానిస్టేబుల్ మిస్సింగ్ కలకలం

**వారధి న్యూస్, వనపర్తి** వనపర్తి జిల్లాలో రామకృష్ణ (పీసీ నంబర్ 2234) అనే కానిస్టేబుల్ మిస్సింగ్ అవ్వడం స్థానికంగా కలకలం రేపింది. పానగల్ పీఎస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ, గత రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. చివరి సారిగా ఎస్కార్ట్ పీసీగా విధులు నిర్వహించిన రామకృష్ణ, ఆ తర్వాత జాడ లేకుండా పోవడంతో అతని భార్య మంజు ఫిర్యాదు చేసింది. ఆర్థిక ఇబ్బందులతో విధులు చేయలేకపోతున్నానని రామకృష్ణ తన భార్యకు మెసేజ్ పెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు సమాచారం. ఈ ఘటనపై వనపర్తి జిల్లా పోలీసులు నాలుగు బృందాలు ఏర్పాటు చేసి రామకృష్ణ ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఆడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజావత్ గారు ఈ విషయంపై స్పందిస్తూ, రామకృష్ణ ఆచూకీ కోసం క్షుణ్ణంగా వెతికిపెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.



# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పుట్ట ఆంజనేయులు

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లా మున్సిపల్ కార్మికులు బుధవారం మర్రికుంట నుండి భారీ ప్రదర్శన చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో జరిగింది. ధర్నా సందర్భంగా 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు అందజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీ నాటికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్ ఐ దవాఖానాను వెంటనే ప్రారంభించాలని, 60 ఏళ్లు దాటిన కార్మికుల పిల్లల పేర్లు నమోదు చేయాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ కట్టాలని కూడా ఆంజనేయులు కోరారు. ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని విధాలుగా ఆదుకోవాలని, కార్మికులకు ఇండ్ల స్థలాలు మరియు ఐదు లక్షల రూపాయల నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, దహన సంస్కారాలకు రూ. 30,000, ప్రమాదంలో మరణిస్తే రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు మరియు మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## హై రిస్క్ గర్భధారణలో విజయవంతమైన సాధారణ ప్రసవం

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** డాక్టర్ ప్రీతి రెడ్డి (గైనకాలజిస్ట్ మరియు ప్రసూతి నిపుణురాలు, ఇన్ఫర్టిలిటీ నిపుణురాలు) బృందం బుధవారం ఉదయం 2:30 గంటలకు నారాయణపేటలోని యశోద కేర్ హాస్పిటల్స్‌లో హై రిస్క్ గర్భధారణను విజయవంతంగా సాధారణ ప్రసవంగా నిర్వహించారు. ఈ కేసు 36+ వారాల ప్రథమ గర్భిణి (ప్రైమి)కు సంబంధించినది, ఆమె తీవ్రమైన రక్తహీనత (హెమోగ్లోబిన్ 4.5g)తో ఆసుపత్రికి చేరారు. రెండు కిలోల తక్కువ బరువు ఉన్న ఆడ శిశువును సాధారణ ప్రసవం ద్వారా ప్రసవించి, ఆ బిడ్డకు మంచి అప్గార్ స్కోర్ (APGAR SCORE) వచ్చింది. ప్రసవ సమయంలో ఎటువంటి ప్రసవానంతర రక్తస్రావం (పోస్ట్ పార్టమ్ హేమరేజ్) లేకుండా రోగిని విజయవంతంగా కాపాడారు. డాక్టర్ ప్రీతి రెడ్డి బృందం ఈ అత్యంత ప్రమాదకర గర్భధారణ కేసును విజయవంతంగా నిర్వహించి, రోగిని, శిశువును సురక్షితంగా సేవలందించారు.




## కల్తీ అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారు చేసి అమ్ముతున్న ముఠా అరెస్ట్

**వారధి న్యూస్, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పోలీసులకు, టాస్క్ ఫోర్స్ బృందానికి విశ్వసనీయ సమాచారం అందగా, చౌడపూర్ మండలంలో శశిధర్ కిరాణా దుకాణంలో కల్తీ అల్లంవెల్లుల్లి పేస్ట్ అమ్ముతున్న ముఠాను అరెస్ట్ చేశారు. దుకాణంలో తనిఖీ చేసి, 938 కిలోల నాసిరకం అల్లంవెల్లుల్లి పేస్ట్, 200 కేజీల కుళ్లిపోయిన ఎల్లిపాయలను స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, పరిగి డీఎస్పి కరుణాసాగర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ సీఐ ఆంజనేయులు, కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఈ దాడులు జరిగాయి. విచారణలో నిందితుడు శశిధర్, మహబూబ్ నగర్‌కు చెందిన బాలకృష్ణ, వెంకటేశ్వర్లు ద్వారా ఈ కల్తీ వస్తువులు కొనుగోలు చేశానని ఒప్పుకున్నాడు. అదుపులోకి తీసుకున్న బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కీసర మండలంలో దామోదర్ రెడ్డి దగ్గర నుంచి ఈ కల్తీ పేస్ట్ తయారు చేస్తున్నట్లు వెల్లడించారు.దామోదర్ రెడ్డికి చెందిన ముకుంద జింజర్, గార్లిక్ పేస్ట్ ఇండస్ట్రీపై రైడ్ చేయగా, అక్కడ 200 కిలోల నాసిరకం అల్లంవెల్లుల్లి పేస్ట్, సిట్రిక్ యాసిడ్, ఏసిటిక్ యాసిడ్, టెస్టింగ్ సాల్ట్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 1138 కిలోల కల్తీ పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితులు శశిధర్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, దామోదర్ రెడ్డిలను రిమాండ్‌కు తరలించారు.కల్తీ పదార్థాలు తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కే. నారాయణ రెడ్డి హెచ్చరించారు. ఈ కేసు ఛేదనలో ముఖ్యపాత్ర పోషించిన టాస్క్ ఫోర్స్ సీఐ ఆంజనేయులు, ఎస్ఐ అన్వేష్ రెడ్డి, సిబ్బందిని ఆయన అభినందించారు.



## చౌటుప్పల్ పోలీసులు ఉత్తమ సేవలకు గాను ప్రశంసించబడ్డారు

**వారధి న్యూస్, చౌటుప్పల్:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ బుధవారం తెలంగాణ డిజిపి డాక్టర్ జితేంద్ర చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. హైదరాబాదులోని ఉప్పల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో సిటిజన్ సర్వీస్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు ఈ ప్రశంస పత్రం ఇవ్వబడింది. ఈ సందర్భంగా, సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ మాట్లాడుతూ, డీజీపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రశంసతో తన బాధ్యతలు మరింత పెరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డిజిపి మహేష్ భగవత్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ మోహన్, మరియు రూరల్ సీఐ రాములు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి :** పట్టణంలోని 7వ వార్డుకు చెందిన రవీంద్ర ఆచారి అనారోగ్యం బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం పంపించారు. శ్రీను , లియాకత్ ఆలీ , ఏవై గిరి ,రఘు ,నరేష్ , బ్రహ్మాచారి లు రవీంద్ర ఆచారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిన రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## ప్రాజెక్టులను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాం

- **50 వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం**
- **పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేస్తాం**
- **భూ నిర్వాసితులకు డబ్బులు పూర్తిస్థాయిలో అందజేస్తాం**
- **ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో మంత్రుల బృందం**





**వారధి న్యూస్,నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో:**సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. నీటిపారుదల శాఖ ప్రాజెక్ట్స్ ల్యాండ్ అక్విజిషన్ కు సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రేపటి సాయంత్రం లోగా స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జె పాటిల్ కు అందజేయాలని కలెక్టర్లకు నీటిపారుదల శాఖ మంత్రి ఆదేశా లు జారి చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశం లో పాల్గొన్నమంత్రులు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, నాగర్ కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, జిల్లా కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయిఉన్నతాధికారులు, మరియు జిల్లా అధికారులు,

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ**

గతంలో వెనుకబడ్డ, వలసలకు జిల్లాగా పేరున్న పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టివిక్రమార్క నాయకత్వంలో సాగునీటి ప్రాజెక్ట్స్ ను పూర్తి చేయడానికి దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తుందని మంత్రులు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని మంత్రి తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లిచ్చి ప్రతీ జిల్లాను సస్యశ్యామలం చేసేలా కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న, పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నార్లాపూర్(కొల్లాపూర్), ఏదుల(గోపాల్ పేట), వ ట్టెం(బిజినేపల్లి), కరివెన( భూత్పూర్), ఉదండాపూర్(జడ్చర్ల), లక్ష్మీదేవిపల్లి(షాద్‌నగర్)లో జలాశయాలను పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు సాగు, త్రాగు నీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి తెలిపారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాం. అన్ని సమస్యలను పరిష్కరించి ప్రాజెక్ట్ లను పూర్తి చేసి తీరుతామన్నారు. పాలమూరు జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఆయన ఆధ్వర్యంలో ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టు అన్నిటిని పూర్తి చేస్తామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి తో పాటు ఇతర ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని అందుకు కావలసిన ప్రణాళికలతో ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు పోతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు . భూ సేకరణతో పాటు నిర్వాసితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా మా ప్రభుత్వం కృషినిత్యంతో పని చేస్తుందని మంత్రి చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం, 50 వేల కోట్ల ఖర్చుతో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు అన్ని చేస్తామని తెలిపారు.

**నార్లాపూర్ లోని హెడ్ రెగ్యులేటరీని సందర్శించిన మంత్రులు.**

పాలమూరులోని నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తాం. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టు పూర్తి కావాల్సిన నిధులను విడుదల చేస్తాం.ఈరోజు ఉదయం నుండి పాలమూరు లోని వివిధ ప్రాజెక్టులను సందర్శించినట్లు, బీమా ప్రాజెక్టులో భాగంగా గట్టు ,శంకర సముద్రం రిజర్వాయర్లను పరిశీలించామని, నార్లాపూర్ లోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లోని అంజనగిరి రిజర్వాయర్ని పరిశీలించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క వారి సూచనలకు అనుగుణంగా పాలమూరులో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేయనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు ఎంత వీలైతే అంత పనులను చేపట్టి పూర్తి చేయించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఈరోజు కూడా ప్రత్యేకంగా జిల్లా మంత్రి, ఎంపీ, మరి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్, ఇరిగేషన్ శాఖల అధిపతులతో కలసి క్షేత్రస్థాయిలో విషయాన్ని అవగాహన చేసుకుని పనులు వేగవంతం చేసి, కొత్త పనులు మంజూరు ఇవ్వడానికి బయలుదేరామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల పరిధిలో నిర్మాణ కొనసాగుతున్న ప్రాజెక్టుల పనుల అంశాలపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్థానికులంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల ప్రాజెక్టులన్నిచిత్తశుద్ధితో వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ఇంజనీర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలు, డ్రైనేజీ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. తర్వాత, ఆసుపత్రిలోని అన్ని వార్డులు, ల్యాబ్, ఎక్రేరూమ్, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్స్‌ను పరిశీలించారు. డాక్టర్స్ రూమ్స్‌కు వెళ్లి, డాక్టర్లతో కలిసి రోగుల వైద్యంపై చర్చలు జరిపారు. ఆసుపత్రిలోని చిన్నారులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలతో ఆప్యాయతగా పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని, డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న విషయంపై శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ కొత్తగా నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్ పనులను పరిశీలించి, వీలైనంత త్వరలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని సూచించారు. అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రధాన సమస్యల గురించి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు కలెక్టర్‌కు వివరించగా, కలెక్టర్ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, ఆసుపత్రి సూపర్డెంట్, ఆర్ ఎం ఓ, డాక్టర్స్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రకృతి సేవ పరమాత్ముని సేవ ఒక్కటే

- **స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా కొనేరు శుభ్రపరచిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు**
- **2 ట్రాక్టర్ ల చెత్త ఏరివేత**
- **సహకరించిన మున్సిపల్ సిబ్బంది , కౌన్సిలర్ లు**

**వారధి న్యూస్, జడ్చర్ల :** స్థానికంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలోని కోనేరు గత కొన్ని నెలలు గా చెత్తా చెదారం, ప్లాస్టిక్ పేపర్ లు, కవర్ లతో నిండి ఉంది. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 వాలంటీర్ లు కేవలం 10 మంది ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. సదాశివయ్య , కమిషనర్ రాజయ్య, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో కోనేరును శుభ్రఓరచడానికి పూనుకున్నారు. చెత్తా చెదారంతో నిండి మురుగు వాసన వస్తున్నా అందులోని ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన దేవుడి ఫోటోలు, పూజా సామగ్రిని ఏదైనా కోనేరులో వేయాలనే మూఢ నమ్మకం వల్ల కోనేరు మొత్తం దేవుడి ఫోటోలు, ప్లాస్టిక్ కవర్ లతో నిండి పోయింది. అందులో ఉంచిన పూజ సామగ్రి కుళ్ళిపోవడం వలన దుర్గంధం వెదజల్లుతుంది. వాటన్నింటిని భరించి వాలంటీర్లు కోనేరు శుభ్రం చేశారు. సుమారు 2 ట్రాక్టర్ ల చెత్తను, 150 కిలోల ప్లాస్టిక్ వేస్ట్ ను సేకరించి మున్సిపల్ సిబ్బందికి అప్పగించారు. నీటిలో తేలుతూ ఉన్న ప్లాస్టిక్ ను చాకచక్యంగా సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. సదాశివయ్య మాట్లాడుతూ.... పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అప్పుడే స్వచ్ఛ భారత్ సాధ్యం అవుతుందని తెలిపారు. భక్తి పేరుతో ప్రజలు దేవాలయాల ప్రాంగణాల్లో ప్లాస్టిక్ కవర్లు ఎక్కువ గా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్ రాజయ్య మాట్లాడుతూ.... పట్టణంలో ప్రతి రోజు మున్సిపాలిటీ సిబ్బంది చెత్త సేకరిస్తూ ఉన్నా కూడా ప్రజలు చెత్త బయట వేస్తున్నారన్నారు. మన ఇంటి పరిసరాల శుభ్రత మన చేతిలోనే ఉందని అప్పుడే మనం ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. పట్టణం లో ఉన్న కొనేరు శుభ్రపరచడానికి ముందుకు కదిలిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లను అభినందించారు. కేవలం రెండున్నర గంటల్లో కోనేరు సాధ్యమైనంత మేర శుభ్రపరిచామని సదాశివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది అశోక్, కృష్ణయ్య, గుడి పూజారి సుదేంద్ర శర్మ, స్థానికులు, 10 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాహుల్, నవనీత్, సాయి, శంకర్,శివసాయి, శివ, సమీర్, హరికృష్ణ, రవీందర్, సాయి కుమార్ లు పాల్గొన్నారు. కోనేరును శుభ్రపరిచిన వాలంటీర్ లను ప్రోగ్రాం ఆఫీసర్ ను ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య అభినందించారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- **మండలంలో పార్టీని బలోపేతం చేయాలి**
- **బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**

**వారధి న్యూస్, జోగులాంబ :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గోవిందు ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలకు పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక ఎన్నికలలో గెలుపుకి పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. మహనీయుల సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు విలువ గురించి ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని విపి సింగ్ హాయంలో మండల్ కమిషన్ అమలు కరో.. నైతో కూర్చి ఖాళీ కరో అని అల్టిమేట్ జారి చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ మండల్ కమిషన్ అమలు జరిగి బీసీలకు రిజర్వేషన్లను సాధించి పెట్టిన ఘనత కాన్షీరామ్, బహుజన్ సమాజ్ పార్టీకే చెందుతుందని ప్రజలకు వివరించాలన్నారు. మండలంలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఫలితాలను రాబట్టాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు బి. రాజు, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, రాజేష్ , బెంజమెన్ తదితరులు పాల్గొన్నారు.



## పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల మంత్రులు, ఎమ్మెల్యేల సందర్శన

- **మంత్రులకు స్వాగతం పలికిన ఉమ్మడి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి**

**వారధి న్యూస్, షాద్ నగర్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గం ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు సహచర షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, జిల్లా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి , శ్రీహరి ముదిరాజ్ , శ్రీనివాస్ రెడ్డిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా తరపున ఆయన మంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు..

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్




## సిపిఎం మహాసభలను విజయవంతం చేయాలి

ఈ నెల 6 న నిర్వహించే సిపిఎం ఏరియా మహా సభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై కార్మిక కర్షక హక్కుల సాధన కోసం సిపిఎం నిరంతరం పోరాటా నిర్వహిస్తుందని అన్నారు. దేశంలోనే లౌకిక ప్రజాతంత్ర సామ్యవాద హక్కులను పాలకులు కాల రాస్తుంటే కమ్యూనిస్టు పార్టీగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని గుర్తు చేశారు నేడు దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని అధికారంలో ఉన్న పాలక పార్టీ మతోన్మాదాన్ని ప్రజలలోకి రెచ్చగొట్టి రాజకీయాలపై పొందేందుకు చేస్తున్న కుట్రలను అడ్డుకునే శక్తి ఒక్క సిపిఎం పార్టీకి మాత్రమే ఉందని అన్నారు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అశోక్ నాయకులు రామయ్య సత్యనారాయణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు




## విస్తృత సేవలలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి.

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించడంలో వైద్యులకు ఫార్మాసిస్టులు అందిస్తున్న సేవలు అత్యంత కీలకమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు జిల్లా కార్యాలయంలో ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తి అని మందుల తయారీ నుండి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట వ్యాధిగ్రస్తులకు వాటి వినియోగం పట్ల తగు సూచనలు సలహాలు ఇవ్వడం వల్ల త్వరగా కోలుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టుల పాత్ర ఏనలేదని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటదాస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్ నాయక్ డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ కృష్ణమోహన్ ప్రభుత్వ ఫార్మాసిస్టుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ శ్రీనివాసులు వెంకటేష్ బాలరాజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు



## పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్యశిబిరం

- జిల్లా కలెక్టర్ అభినందన

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందించారు. మంగళవారం స్వచ్ఛతా సేవా కార్యక్రమం కింద పాల్వంచ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ ఓ భాస్కర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్మికులు వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు పొందాలని సూచించారు. ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వానికి కార్మికుల సేవలు గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. పరిశుభ్రత ద్వారా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కార్మికులు చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం, ఉత్తమ సేవలు అందించిన పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మున్సిపల్ కమిషనర్, అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.



## నారాయణపేట జిల్లాలో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణ

**వారధి న్యూస్,నారాయణపేట:** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీసులు నిర్వహించిన డ్యూటీ మీట్, నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం జరిగింది. డిజిపి ఆదేశాల ప్రకారం, ఈ కార్యక్రమాన్ని డిసిఆర్బి డీఎస్పీ మహేష్ నేతృత్వంలో నిర్వహించారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం చేయాలంటే సరైన ఆధారాలు మరియు నేర దర్యాప్తు కీలకమని పేర్కొన్నారు. ఈ మీట్ లో సైంటిఫిక్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, యాంటీ సబాటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్‌నెస్ కాంపిటీషన్, మరియు డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ వంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోలీస్ డ్యూటీ మీట్, చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేసేందుకు పోలీసులలో ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్, డి.ఎస్.పి ఎన్ లింగయ్య, మరియు ఇతర పోలీసులు పాల్గొన్నారు.ఈ మీట్ ద్వారా నారాయణపేట జిల్లా పోలీసులకు మంచి పేరు తెచ్చేలా, ప్రతిభ కనబరిచేలా అధికారులు ప్రోత్సహించారు.

# ప్రాజెక్టుల పూర్తితో పూర్తి ఆయకట్టుకు నీరు అందిస్తాం

- ప్రాజెక్టులను పూర్తి చేసేందుకే సందర్శన. వలసల జిల్లా రూపురేఖలు మారుస్తాం.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** వలసల జిల్లాగా పేరున్న ఉమ్మడి పాలమూరు జిల్లాను రూపురేఖలు మార్చి ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రాజెక్టులను సందర్శించడం జరిగిందని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులను సందర్శించిన ఆయన నాగర్ కర్నూలు జిల్లాలోని కొల్లాపూర్ మండలం నార్లాపూర్ బిజినేపల్లి మండలం వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ ప్రాజెక్టులను సందర్శించారు రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎంపీ మల్లురవి తో పాటు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్టులను సందర్శించి కొనసాగుతున్న పనుల వివరాలను అధికారులతో తెలుసుకున్నారు అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రతినిధులు ఆర్థిక మరియు ఇరిగేషన్ శాఖల ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను మూడు సంవత్సరాల లో పూర్తి చేస్తామని ప్రారంభించి 27,500 కోట్లు ఖర్చు చేసిన ఎకరాకు కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా పాలమూరు ఉమ్మడి జిల్లాలో పాలమూరు రంగారెడ్డి కల్వకుర్తి నెట్టెంపాడు బీమా గట్టు కోయల్ సాగర్ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వీటి ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు అనేక గ్రామాలకు త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ప్రజలకు తాగునీరు సాగునీరు కల్పించేందుకు ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒక పర్యాయం సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రజలను ఆదుకుంటామన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క జిల్లా మంత్రులు ఎమ్మెల్యేల సహకారంతో పనులను వేగవంతం చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలసి నిర్వహించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరికీ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల పక్కన ఉన్న గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఫస్ట్ రెస్పాండర్‌గా ఉండేందుకు పెట్రోల్ బంకులు, దాబాలలో పనిచేసే వారికి ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన కలిగించాలన్నారు.జిల్లాలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని, అటవీ ప్రాంతాల వద్ద నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. అటు ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారి సదానందంకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ తానాజీ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డి సి హెచ్ ఓ రవిబాబు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లందు మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

**వారధి న్యూస్, పిట్లం:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని కామారెడ్డి జిల్లా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులను హెచ్చరించారు. బుధవారం, పిట్లం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల మరియు జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేశారు.కస్తూరిబా పాఠశాలలో నీటి సమస్య ఉన్నదని, దానిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల డార్మెటరి, డైనింగ్ హాల్‌లను సందర్శించి, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ సరితకు సూచించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నీటి సంపును పరిశీలించి, దానిని ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పడుతున్న సమస్యలపై పలువురు సబ్ కలెక్టర్‌కు వివరించగా, ఆమె ఆసుపత్రికి కావలసిన సదుపాయాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని తెలిపారు.పిట్లం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ దేవి సింగ్‌కు సూచించారు. విద్యార్థులకు విద్యపై పలు సూచనలు చేశారు.పిట్లం మండల కేంద్రంలోని అంగన్వాడి 7వ సెంటర్‌ను పరిశీలించి, అక్కడ దుర్వాసన వెలువడుతోందని, దానిని సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడి సెంటర్ నిర్వాహకురాలు ప్రవీణకు ఆదేశించారు. అంగన్వాడి సెంటర్‌లో చిన్న పిల్లలు ఉంటే, వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ రేణుకాకు సూచించారు.జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాలలో తలెత్తిన సమస్యలు పరిష్కారం అయ్యాయా లేదా అని పాఠశాల ప్రిన్సిపల్ రబ్బానిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం తహసీల్దార్ వేణుగోపాల్, ఎంబిడీవో కమలాకర్, ఎంపీఓ యాదగిరి, ఆర్ఐ సితాలే, ఎంఈఓ దేవి సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కోదాడలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**వారధి న్యూస్, కోదాడ:** కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్‌కు చెందిన గుడిమళ్ల సతీష్ (32) బుధవారం మధ్యాహ్నం చేపలు పట్టటానికి తన భార్య అపర్ణ, బావమరిది జంపాల భద్రయ్య మరియు మరికొందరితో కలిసి కోదాడ పెద్ద చెరువు వద్దకు వెళ్ళాడు. చెరువులో చేపలు పట్టేందుకు కరెంట్ పోల్‌కు కరెంట్ తీగ తగిలించి, మరొక చివర కరెంట్ వైర్‌ను చేతిలో పట్టుకుని ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి పడిపోయాడు. అది చూసిన అతని భార్య అపర్ణ, బావమరిది భద్రయ్య మరియు ఇతరులు కలిసి సతీష్‌ను కోదాడలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు సతీష్ చనిపోయాడు. మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ ఏఎస్సై చారి కేసు నమోదు చేసి, పరిశోధన ప్రారంభించారు.



## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నివాళులు

**వారధి న్యూస్, కూకట్‌పల్లి:** విశ్వ మానవుడు మరియు మానవతావాది పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని, వివేకానంద నగర్ 122 డివిజన్ బాగ్ ఆమీర్ బీజేపి కార్యాలయంలో నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీజేపి సీనియర్ నాయకుడు డాక్టర్ నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డాక్టర్ నరేష్ మాట్లాడుతూ, "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయుడు ఎంతోమందికి మార్గదర్శకుడు. కడుపు కాటుకు పుట్టి, ఆత్మవిశ్వాసంతో అంచలంచెలుగా ఎదిగారు. ఆయన తన ఆశయాలను, దేశం కోసం సర్వస్వం అర్పించారు" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, ఇతర బీజేపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాద్యతయుతమైన విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలి

- ఐ జి చంద్రశేఖర్ రెడ్డి




**వారధి న్యూస్, మెదక్:** మల్టీ జోన్ 1 ఐ.జీ.పి. ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, బుధవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి, పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు.ఈ సందర్భంగా, ఐజీ మాట్లాడుతూ, "జిల్లా పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని" అన్నారు. నేర విచారణలో జాప్యం జరగకుండా, బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అలాగే, జిల్లాలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మెదక్ జిల్లా, హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్నందున, గుర్తు తెలియని మృతదేహాలను అక్కడ పడవేసే అవకాశం ఉన్నందున, జాతీయ రహదారుల వెంట మరియు నర్సాపూర్ అటవీ ప్రాంత రహదారుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలను నివారించే అవకాశం ఉందన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాల్లో మరియు పట్టణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి పోలీస్ శాఖ కృషి చేయాలని ఆయన తెలిపారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.అదనంగా, కల్తీ కల్లు దుకాణాలపై నిఘా ఏర్పాటు చేసి, అనుమతులు లేని దుకాణాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రియల్ ఎస్టేట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని, పేద, మధ్యతరగతి వర్గాలు ఇబ్బందుల పాలవుతున్నాయని, ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు ఎస్.పి ఎస్. మహేందర్, డి.ఎస్.పీలు ప్రసన్న కుమార్, వెంకట రెడ్డి, జిల్లా సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



## నెరటోనిగూడెం గ్రామంలో బిటి రోడ్డు పనులు ప్రారంభం

**వారధి న్యూస్, మునుగోడు:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో, కచలాపురం నుండి నేరటోనిగూడెం మీదుగా సింగారం వాగు వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, "దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ బిటి రోడ్డుకు, ఈ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో మోక్షం లభించింద"ని తెలిపారు. నెరటోనిగూడెం గ్రామస్థులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలగోని సత్యం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, అలాగే కచలాపురం, మునుగోడు, చీకటి మామిడి గ్రామాల మాజీ సర్పంచులు మరియు వివిధ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో లైంగిక దాడి: నిందితుడికి జీవిత ఖైదు



**వారధి న్యూస్, కామారెడ్డి:** జిల్లాలోని దేవన్ పల్లి పోలీసు స్టేషన్ కు సంబంధించి మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడైన మరిపల్లి బాలకృష్ణ(40)కు జీవిత ఖైదు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు ప్రకటించినట్లు ఎస్పీ సింధు శర్మ తెలిపారు.2023 మార్చి 8న, కామారెడ్డి మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను బాలకృష్ణ బైకుపై తీసుకెళ్లి, అక్కడ అత్యాచారం చేశాడు. మైనర్ బాలికను అబద్ధపు బాటలు చూపించి, కల్లు తాగించి చీకటి పడుతున్న సమయంలో గ్రామ శివాలయం వద్ద వదిలి వెళ్లినట్లు వెల్లడైంది. మాల కింద ఉన్న బాలిక తండ్రి తన కుమార్తెను వెతుకుతూ దేవాలయం వద్ద అపస్మారక స్థితిలో కనిపించి, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత మైనర్ బాలిక స్పృహలోకి వచ్చి జరిగిన విషయాన్ని తెలిపారు.ఈ ఫిర్యాదు మేరకు దేవన్ పల్లి పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి, సాక్షులను విచారించి, బలమైన ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.న్యాయ మూర్తి కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన తర్వాత నిందితుడిపై మోపిన నేరం రుజువు అయినందున, జీవిత ఖైదు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా, మైనర్ బాలిక భవిష్యత్ అవసరాల నిమిత్తం జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా 7 లక్షల రూపాయలు అందజేయాలని సూచించారు. ఈ కేసును సరైన పద్ధతిలో విచారణ చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



## మిర్యాలగూడలో యువతిపై సామూహిక అత్యాచారం

- **ముగ్గురు నిందితులు అరెస్టు**

**వారధి న్యూస్, మిర్యాలగూడ:** దామరచర్ల మండలం పుట్టలతండాలో యువతిపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, డీఎస్పీ మాట్లాడుతూ, పుట్టలతండాకు చెందిన యువతీ హైదరాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారని, అక్కడి యువకుడు రూపావత్ నాగు గత మూడు సంవత్సరాలుగా ఆమెను ప్రేమిస్తూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించినట్లు వెల్లడించారు. ఈ నెల 14న, యువతీ పెళ్లి గురించి నిలదీశేకాక, నాగు, అతని తల్లి బుజ్జీ మరియు బావ క్రాంతి కలిసి ఆమెను హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు చెప్పారు.నాగు, తన బావతో కలిసి, యువతిని పొలాల వద్దకు తీసుకెళ్లి అత్యాచారం చేశారని, ఆమె ప్రతిఘటించగా, వారు ఆమెను తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఆమె అక్కడే చనిపోయిందని, తరువాత చెట్టుకు వేలాడదీసి ఆత్మహత్యగా చూపించినట్లు వివరించారు. డీఎస్పీ ప్రస్తావించినట్టుగా, నాగు, బుజ్జీ, క్రాంతి లను అరెస్టు చేసి, స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా, వారికి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు.




## స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు

**వారధి న్యూస్, శేరిలింగంపల్లి:** ఇందిరా మహిళ శక్తి స్కీమ్ లో భాగంగా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శేరిలింగంపల్లి జోన్ లో ప్రధాన కూడళ్ల దగ్గర పార్కులలో క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందరెడ్డి ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఇందిరా మహిళా శక్తి పాలసీ, మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించేందుకు ఏర్పాటైన ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్) GHMC అధికారులతో పాటు, జోనల్ అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా, ఆదీకరులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్ రెడ్డి, ఆల్ ప్రాజెక్టు అధికారులు, డీసీ యూసఫ్ గూడ, జకీయ సుల్తానా, డిసి శేర్లింగంపల్లి సర్కిల్ ముకుంద రెడ్డి, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సర్కిల్ 19 యూసఫ్ గూడా సాల్మన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ విధంగా, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదం చేయడమే లక్ష్యం.



### ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దీక్ష

## విద్యా రంగంలో మార్పు అవసరం

**వారధి న్యూస్, మిర్యాలగూడ:** ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ ముందు చేపట్టిన దీక్షను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం మార్పు కావాలని, విద్యా శాఖ సరిగ్గా పనిచేయకపోతే మిగతా శాఖల పని ఎలా ఉంటుందో ప్రశ్నించారు.

మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన పనులు పూర్తిగా పూర్తి చేయకపోతే, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఎలా ముందుకు పోతాయని తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని, దామరచర్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రహరి గోడ, కళాశాల భవనాలను పూర్తి చేయాలని కోరారు.అనంతరం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బకాయిలో ఉన్న రూ. 8 వేల కోట్ల స్కాలర్ షిప్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మటిక్ చార్జీలు పెంచాలని, మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మూడావత్ జగన్, కుర్ర సైదా నాయక్, పట్టణ కార్యదర్శి న్యూమన్, ప్రసన్న, దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్న నాయక్, పుట్ట సంపత్, నవదీప్, శ్రీకాంత్, దత్తు తదితరులు పాల్గొన్నారు.ఈ విధంగా, విద్యార్థుల ప్రయోజనాలను రక్షించేందుకు మరిన్ని ఉద్యమాలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు హామీ ఇచ్చారు.

# కామ్రేడ్ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకం

**వారధి న్యూస్, వనపర్తి :** సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, జిల్లా నేతలు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీరామ్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి శ్రీహరి, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ అన్నారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో కామ్రేడ్ ఏబీ బర్ధన్ జయంతి ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహారాష్ట్ర నాగపూర్ లో




జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారన్నారు. అసెంబ్లీలో పేదలు, కార్మికులు,రైతుల గొంతుక అయ్యారన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా సిపిఐ సరైన దిశలో నడిపించారని, త్వరలో సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ దినం జరుపుకోబోతోందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, నాలుగేళ్లు జైలు శిక్ష అనుభవించారని, రెండేళ్లు అజ్ఞాత జీవితం గడిపిన పోరాటయోధుడు బర్ధన్ అని కొనియాడారు. ఆయన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన మరణించిన రోజు ఐదు జతల బట్టలు, రెండు జతల బూట్లు, 150 పుస్తకాలు మాత్రమే ఉన్నాయన్నారు. కమ్యూనిస్టుగా ఆయన జీవితం అందరికీ మార్గదర్శకం కావాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చంద్రయ్య, కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, సీఎన్ శెట్టి , కుతుబ్, ఎత్తం మహేష్, విష్ణు, చందు, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గా ఎల్ వి రమణ ముదిరాజ్

- **ఘనంగా దీన్ దయాళ్ జయంతి, పుష్పాంజలి ఘటించిన వర్షిత్ రెడ్డి**

**వారధి న్యూస్, నల్లగొండ :** టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నల్లగొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జిగా ఎల్వి రమణ ముదిరాజ్ నియామకమైనట్లుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో దీన్ దయాళ్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పుష్పాలతో నివాళులర్పించి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ .... నల్లగొండ జిల్లా బీజేపీ పార్టీ తరపున టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. నల్లగొండ జిల్లాఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా ఎంపికైన ఎల్వి రమణ ముదిరాజ్ మాట్లాడుతూ ....తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 30వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడనుందని, జిల్లావ్యాప్తంగా బీజేపీ నాయకులను, శ్రేణులను సమన్వయం చేసి ఓటర్లందరినీ కలిసి వారి మద్దతుతో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చింతా ముత్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి మోహన్ రెడ్డి, నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, టంగుటూరి శ్యామ్, గడ్డం మహేష్, గుడిసె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## పోషణ్ అభియాన్ వారోత్సవాలు

**వారధి న్యూస్, బిజినపల్లి :** మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో బుధవారం రైతు వేదికలో పోషన్ అభియాన్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్త్రీలు మంచి ఆహారం తీసుకోవాలని , పిల్లలకు సరిపడు పౌష్టికాహారం అందించాలని వైద్యాధికారి డాక్టర్ ఆలోచన సూచించారు. ఐసిడిఎస్ అధికారి సంగీత, ఎంపీడీవో కథలప్ప , పంచాయతి కార్యదర్శి అనంతరావు మాట్లాడుతూ... ఈనెల ఒకటి నుండి 30వ తేదీ వరకు పోషకాహార మహోత్సవాలు జరుపుకుంటున్నామని అందులో భాగంగానే బుధవారం రైతు వేదికలో పోషణ్ అభియాన్ జరుపుకుంటున్నామని తీవ్ర , అతి తీవ్ర లోప పోషణ అండర్ వెయిట్ ఉన్న పిల్లలను నార్మల్ కు తీసుకురావాలని ఆమె అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వము పోషణ అభియాన్ కార్యక్రమం చేపట్టిందని ప్రజల్లో చైతన్యము తీసుకొచ్చేందుకు కృషి చేస్తుందని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు సమతుల ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. డాక్టర్ ఆలోచన మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన సూచనలు, సలహాలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్లు శారద, పి విజయలక్ష్మి, కే వెంకటేశ్వరమ్మ, ఏ సుజాత, శ్రీదేవి , గంగమ్మ , ఆశా కార్యకర్తలు ఏం కృష్ణవేణి , ఎన్ అనిత, ఎన్ వసుంధర , ఫీల్డ్ అసిస్టెంట్ ఏం పీరు నాయక్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నిషేధిత మత్తు పదార్థాలు

## విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..

- **ఏసిపి శ్రీనివాసరావు**
- **కొత్తూర్ లో పోలీసుల విస్తృత తనిఖీలు**
- **గుట్కా విక్రయిస్తున్న మూడు షాపులపై అలాగే మూడు బెల్ట్ షాప్ లపై కేసులు నమోదు**

**వారధి న్యూస్, కొత్తూర్:** పాన్ షాపులు, కిరాణా షాపులలో నిషేధిత గంజాయి ,పాన్ గుట్కా మసాలాలు మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసిపి శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీలోని సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో కిరాణా షాపులు ,పాన్ డబ్బాలు,బెల్ట్ షాపులు,ఓయో రూములలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీసులు కిరాణా షాపులో తనిఖీ చెయ్యగా గుట్కా విక్రయిస్తున్న మూడు షాపులపై, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మూడు బెల్ట్ షాప్ లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపులలో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయాలు కొనసాగిస్తే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిఐ, కొత్తూరు ఎస్సై జి.శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టిన రాజేశ్వరి

**వారధి న్యూస్ , బిజినపల్లి :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల ప్రజా పరిషత్, మండల స్పెషల్ ఆఫీసర్ గా రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, ఎంపీ ఓ వెంకటయ్య , జూనియర్ అసిస్టెంట్ సుధీర్ , సిబ్బంది పాల్గొన్నారు.




### ప్రజా సంక్షేమానికి

## అభివృద్ధి కృషి: ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్

**వారధి న్యూస్, గండిపేట్:** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్, ప్రజా సంక్షేమానికి అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో 2.86 కోట్ల రూపాయల మున్సిపాలిటీ సాధారణ నిధులతో చేపట్టిన వివిధ పనులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా, వైఎస్ఆర్ కాలనీలో 12 లక్షలతో ఓపెన్ జిమ్, రూ.50 లక్షల వ్యయంతో గోల్డెన్ టెంపుల్ నుంచి వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ వరకు బిటీ రోడ్డు నిర్మాణం, రూ.34 లక్షల అంచనాతో ఎంప్లాయిస్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులు, రూ.42 లక్షలతో కొనుగోలు చేసిన నూతన క్రేన్‌లను ఆయన ప్రారంభించారు.అంతేకాకుండా, రూ. కోటి అంచనా వేయించి వట్టినాగులపల్లిలో డంపింగ్ యార్డు వద్ద కంపోస్ట్ షెడ్డు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కమీషనర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ శ్రీధర్, డిఈఈ దివ్యజ్యోతి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## డివిజన్ స్థాయి క్రీడలలో ప్రతిభకనబరిచిన వెన్నచర్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ డివిజన్ స్థాయి ఆటపోటీలో వెన్నచర్ల గ్రామ హైస్కూల్ విద్యార్థులు అండర్ 14 టీన్ కబడ్డీ లో బాలికలు ప్రథమ బహుమతి, అండర్ 19 టిన్ కబడ్డీ లో బాలికలు ద్వితీయ బహుమతి, ఖోఖో బాలురు ద్వితీయ బహుమతి సాధించారు. గ్రామ సీనియర్ నాయకులు,యువ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాము , పీఈటీ వినయ్ కుమార్ గౌడ్ , గ్రామ సోషల్ వర్కర్ తిరుపతయ్య గౌడ్ ను శాలువాలతో ఎండీ నిరంజన్, వంగూరి రమేష్,డి. దేవరాజు లు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాము మాట్లాడుతూ.... మా వృత్తిలో భాగంగా విద్యార్థుల భవిష్యత్ మంచిగా ఉండాలని మా ప్రయత్నం ఎప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు మంచి ఆలోచనలతో అత్యున్నత స్థాయికి ఎదిగే విధంగా మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

**- జాతీయ హిందీ దివాస్ పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

జాతీయ హిందీ దివాస్ సందర్భంగా పాఠశాలలో హిందీ భాషలో నిర్వహించిన డ్రాయింగ్, వాకబులరీ,వ్యాసరచన, దేశ భక్తిపాటలు పోటీలు నిర్వహించిన హిందీ పండిట్ షాకీర్ పాషా స్వంత ఖర్చులతో బహుమతులను ఉపాధ్యాయుడు రాము , గ్రామ పెద్దలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుంటిపిల్ల రాముడు, ఎండీ నిరంజన్, డి దేవరాజు, వంగ లింగస్వామి గౌడ్, బై రాజు, ఎం శంకర్, ఇరుగదిండ్ల మల్లేష్, ఉప్పరి కుర్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time
# మూవీ టైమ్

# నీ అందానికి 'సాహో'



బాలీవుడ్ మూవీ తీన్ పత్తి తో 2010 లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రద్ధా కపూర్. ఇండస్ట్రీలో నెపో కిడ్ గా అడుగు పెట్టినప్పటికీ తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం చాలా కష్టపడింది. విభిన్నమైన సినిమాలను, పాత్రలను ఎంపిక చేసుకున్న శ్రద్ధా కపూర్ స్టార్ హీరోలకు జోడీగా నటించి ఇండస్ట్రీలో మంచి పేరు సొంతం చేసుకుంది. కుటుంబ నేపథ్యంను వినియోగించుకోకుండా తనకంటూ సొంత గుర్తింపు దక్కించుకున్న ఈ అమ్మడు సౌత్ లోనూ మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు ప్రతి పాత్రకు కష్టపడే తత్వం కారణంగా బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. టాలీవుడ్ లో ఈ అమ్మడు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ చేసిన సాహో సినిమాలో నటించింది. ప్రభాస్ తో ఈ అమ్మడు చేసిన రొమాన్స్ కి పాన్ ఇండియా ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆ సినిమా తెలుగు లో హిట్ కాకున్నా హిందీలో కమర్షియల్ గా బిగ్ సక్సెస్ ను సొంతం చేసుకుంది. సాహో సినిమా తర్వాత టాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వచ్చినా వాటిని శ్రద్ధా సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. హిందీలో ఈ అమ్మడు ప్రస్తుతం బిజీ బిజీగా సినిమాలు చేస్తోంది. ఏడాదికి ఒకటి రెండు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు ఇటీవల స్త్రీ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చి సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. హీరోలకు సైతం సాధ్యం కానీ భారీ వసూళ్ల ను స్త్రీ 2 తో శ్రద్ధా కపూర్ సొంతం చేసుకుంది. హర్రర్ కాన్సెప్ట్ తో వచ్చిన ఆ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ స్థాయి అందం శ్రద్ధాకే సాధ్యం అన్నట్లుగా ఈ ఫోటోలో చాలా అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్ ల్లోనే కాకుండా చీర కట్టులోనూ ఇంత అందంగా ఉన్న శ్రద్ధా కపూర్ మళ్లీ తెలుగు లో నటిస్తే చూడాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు. సాధారణంగా ముద్దుగుమ్మలు నడుము అందం చూపించి, థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తేనే ఆ ఫోటోలు వైరల్ అవుతాయి. కానీ శ్రద్ధ ఈ ఫోటోల్లో కనీసం నడుము అందం చూపించలేదు, క్లీవేజ్ షో చేయలేదు అయినా భలే ఉందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ తెగ లైక్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలను సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా షేర్ చేసుకుంటున్నారు. స్త్రీ 2 సినిమా తర్వాత ఈ అమ్మడి స్థాయి అమాంతం పెరిగింది. పలువురు యంగ్ హీరోల పారితోషికం తో పోల్చితే ఈమె పారితోషికం ఎక్కువ ఉందని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.



## 'గేమ్ ఛేంజర్' నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా' ప్రోమో

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్, సినీ లవర్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్‌ను ఇచ్చేశారు. సెప్టెంబర్ 28న సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా' ప్రోమో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు. పల్లవిలోని లైన్స్ చూస్తుంటే.. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ నుంచి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీ నుంచి పక్కా మాస్ బీట్ సాంగ్ ఆడియెన్స్‌ను అలరించబోతుందని అర్థమవుతుంది. ఈ పాటను ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ రాశారు. ఇప్పటికే 'గేమ్ చేంజర్' నుంచి వచ్చిన 'జరగండి జరగండి..' పాట ఎంత సెన్సేషన్ అయ్యిందో అందరికీ తెలిసిందే. తాజాగా సెకండ్ సాంగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకుల్లోనూ సరికొత్త ఎనర్జీనిచ్చింది. వినయ విధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించటానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్ స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ అన్నీ మావే అనే కాన్ఫిడెన్స్ కనిపిస్తోంది గేమ్ ఛేంజర్ యూనిట్ లో. లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బురపరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ ప్రైజ్‌కి దక్కించుకుంది.

## మెమొరబుల్ జర్నీ ఇచ్చిన "క" టీమ్ కు థ్యాంక్స్ చెప్పిన దర్శకులు సుజీత్, సందీప్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. రీసెంట్ గా "క" సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా టీమ్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు దర్శకద్వయం సుజీత్, సందీప్. "క" సినిమా తమకు మెమొరబుల్ ఎక్సీపిరియన్స్ ఇచ్చిందని వారు ఈ పోస్ట్ లో తెలిపారు. సుజీత్, సందీప్ స్పందిస్తూ - "క" సినిమా షూటింగ్ ఎక్సీపిరియన్స్ ను మాటల్లో చెప్పలేకపోతున్నాం. టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా మారిపోయాం. అహర్నిశలు సినిమా కోసం పనిచేశాం. మేమంతా ఇష్టంతో పనిచేయడం వల్ల ప్రతి కష్టంలోనూ హ్యాపీగా ఫీలయ్యాం. "క" సినిమా మాకు జీవితాంతం గుర్తుండే అనుభవాలు ఇచ్చింది. షూటింగ్ పూర్తయినందుకు బాధగా ఉన్నా, రేపు "క" సినిమా అందించబోయే విజయాలకు హ్యాపీగా ఎదురుచూస్తున్నాం. మూవీకి వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. అని అన్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. "క" సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు.